# రాంగ్ నంబర్... కాదు

## వీరభద్రరావు పవిత్ర

రాధారాణి చాలా ఆనందంగా వుంది. లేడి పిల్లలా గంతులేస్తోంది. ఆమెకు పాతికేళ్ళ వయస్సుంటుంది. ఆరోగ్యంగా అందంగా వుంటుంది. చక్కని పొడుగు, పొడుగుకి తగ్గ దబ్బపండురంగు వళ్ళు... చిలిపితనం ఉట్టిపడే కళ్ళు....ఎత్తైన గుండెలు. 'కేర్ ఫ్రీ' వారి అడ్వర్టయిజ్‌మెంట్ బొమ్మలా వుంటుంది.

షాంపూతో తలంటుకుని డ్రెస్సింగ్ టేబిల్ ముందు నిలబడి అద్దంలో తన అందాన్ని తనే చూసుకుంటోంది. ఆమె ఊహల్లో....సుమన్-కాస్సేపట్లో అతనొస్తాడు. తను అతని కౌగిట్లో ఒరిగిపోతుంది. తనంటే సుమన్ కెంత ఇష్టం....? బైట ఎంతో గంభీరంగా ఉండే సుమన్....తనదగ్గర ఎంత చిలిపిగా ప్రవర్తిస్తాడు. లౌ మేకింగ్ ఒక ఆర్టు....అది అతనికే తెలుసు. సుమన్ పెద్ద అందగాడు కాదు....హి ఈజ్ మేన్లీ—మొగాడికి అందం ఎందుకు మగతనం కావాలి.

విజయ్.... అందంగా వుంటాడు.... ఎర్రటి ఎరుపు....కాని ఎందుకు? డబ్బు సంపాయించడంలోవున్న శ్రద్ధలో పదోవంతు తనమీద వుంటే బాగుండేది.

రాధ టైంకేసి చూసుకుంది. పదకొండవడానికి ఇంకా పదినిమిషాలుంది....మరో పది నిముషాల్లో తన కళ్ళముందు సుమన్....అతని గుండెల్లో తను.

రాధ తల దువ్వుకుంది. జుట్టు అలా వేళ్ళాడేటట్టు ఒదిలేస్తే సుమన్‌కెంతో ఇష్టం.... తెల్లటి మేక్సీ వేసుకుంది. ఇంటిమేట్ సెంటు స్ప్రే చేసుకుంది. ముఖానికి మేకప్ పూర్తయ్యింది. మళ్ళీ అద్దంలోకి చూసుకుంది.

"నన్నిలా చూస్తే సుమన్‌కి కళ్ళు తిరుగుతాయి. అతని రసికత కీవేళ పగ్గాలుండవ్...." అనుకుంది.

టైం చూసింది....పదకొండు.

* * *

రాధ బాగా డబ్బున్న ఇంట్లో పుట్టింది.

ఆమెకు నాగరికతమీద మోజెక్కువ.... డ్రెస్సింగ్‌లోకాని, మాటలోకాని, నడతలోకాని....నాగరికత కనిపిస్తుంది. కాలేజీలో చదువుకున్నప్పట్నుంచి ఆమెకు విచ్చలవిడితనం ఎక్కువ. ఆమె బోయ్ ఫ్రెండ్స్‌తో పిక్నిక్కుల కెళ్ళేది........సినిమాలకెళ్ళేది, షికార్లకెళ్ళేది .... క్లబ్బులకెళ్ళేది .... 'అలా వెళ్ళకూడదని' ఆమె తలిదండ్రు లెప్పుడూ చెప్పలేదు.

వాళ్ళు బతుకుతున్న క్లాస్ సొసైటీకి అలాంటి విచ్చలవిడితనం తప్పుకాదు.

పార్థుతో కాశ్మీర్ వెడతానన్నప్పుడు, రవీంద్రతో ఢిల్లీ క్రికెట్‌మాచ్ చూడ్డాని కెడతానన్నప్పుడు ఆమెక్కావల్సిన డబ్బిచ్చి "స్వెట్టర్స్ తీసికెళ్ళడం మర్చిపోకు........చలి కుదిపేస్తుంది" అన్నాడే తప్ప....ఎవరితో వెడుతున్నావని అడగలేదు తండ్రి.

ఆమె పెళ్ళిచెయ్యాలనుకున్నప్పుడు ఆమె తండ్రి అల్లుడు తన అంతస్థుకు తూగుతాడా లేదా?....అన్న విషయమే ఆలోచించాడు.

అల్లుడికి కారుందా?....ఉంది.

మేడవుందా?....ఒకటికాదు రెండున్నాయి.

"నాక్కాబోయే అల్లుడికి ఇంకేమున్నాయి?"

చాలా వున్నాయి సార్....చాలా వున్నాయి.

పది కంపెనీల్లో షేర్లున్నాయి........నాలుగు ఫ్యాక్టరీల్లో వాటాలున్నాయి. స్వంతంగా లక్షల మీద నడిచే పెద్ద వ్యాపారం వుంది.

"ఇంకేం కావాలి........నాకు అల్లుడు కావడాన్కి కావల్సిన అర్హతలన్నీ ఉన్నాయ్...." అనుకున్నాడు తండ్రి.

"ఒకే డాటర్?___" అంటే.

"ఒకే డాడీ!" అనుకున్నారు....

రాధకు విజయ్‌తో బ్రహ్మాండంగా పెళ్ళి జరిగింది.


పెళ్ళి జరిగిన కొద్దిరోజులకే రాధకు భర్త విజయ్ పూర్తిగా అర్థమయ్యాడు.

అతని క్లబ్బులక్కర్లేదు. ఫ్రెండ్స్ అక్కర్లేదు. సినిమా లక్కర్లేదు ........ పిక్నిక్ లక్కర్లేదు.

లేనుగాక, భరించలేను.

ఎంత మింటింగ్ మిషన్ని కట్టుకున్నా.... జీవితానికి మరో మగాడి ఆదరణ, ఆలంబన కావాలి....ప్రకృతి సిద్ధమైన కోర్కెలు తీరడాన్కి ఆడదానికి మగాడు, మగాడికి ఆడది కావాలి........తప్పదు........గీతలో కృష్ణుడు, బైబిల్లో జీసస్ ఈ విషయం చాలా స్పష్టంగా చెప్పారు.

పోనీలే జరిగిపోయిందేదో జరిగిపోయింది. విజయ్....వాడో మింటింగ్ మిషననుకోకు.... వాడి జీవితలక్ష్యం డబ్బు సంపాయించడమే.... నీలాటి ఆడదాన్ని ఇంట్లో పెట్టుకుని అసలు



"ఛీ సరదాల్లేని మనిషి" అనుకుంది రాధ.

అతనిక్కావల్సిందల్లా .... డబ్బు, డబ్బు, డబ్బు.

బాంక్ ఎకౌంట్ పెరిగేకొద్దీ అతనికి బి.పి.లాగ ఆనందం పెరుగుతుంది.

"ఛీ! అంతకన్నా మింటింగ్ మిషన్ని పెళ్ళిచేసుకున్నా బాగుండేది...." అని చాలా సార్లనుకుంది.

అలా ఓసారనుకుంటున్నప్పుడు....

"నో....నో....రాధా! నువ్వలా అనుకోవద్దు....నువ్వలా అనుకుంటే నేనసలు భరించ

వాడికి బైటికెలా వెళ్ళ బుద్ధౌస్తోంది .... సమ్ థింగ్ రాంగ్ విత్ హిమ్.

నువ్వేం కంగారుపడకు రాధారాణీ! నువ్వు బాధపడుతుంటే నేను చూడలేనుగాక చూడలేను. నేనున్నాను-నీకు ఆలంబనగా.

నీ మనసు కుదుటపడటానికి కొన్నాళ్ళు ఛేంజాఫ్ ప్లేస్ కావాలి .... పదిరోజులు సిమ్లా వెళ్దాం-" అన్నాడు ఆమె క్లబ్‌మేట్ సుమన్.

సుమన్లో ఆమెకు 'మగాడు' కనబడ్డాడు.

రాధ చాలా ఆనందపడింది.

"షరే ఛేంజ్ సిమ్లా వెడుతున్నాను" అని భర్తతో చెప్పినప్పుడు

"నన్నుకూడా రమ్మంటావేమోనని హడలి పోయాను....అహఁ ఏంలేదు....యివతిల బిజినెస్...." అన్నాడే తప్ప ఎవరితో వెళుతున్నావని అడగలేదు.

రాధ, సుమన్ సిమ్లా వెళ్ళారు.

అతనిలో ఆమెకు మంచి స్నేహితుడు, చక్కటి కంపానియిన్ అంతకన్నా ఛక్కటి ప్రియుడు కనిపించారు.

సిమ్లా ట్రిప్ వాళ్ళ మనసుల్ని, సిమ్లా చలి వాళ్ళ శరీరాల్ని ఏకం చేసాయి.

"నాటీ....యూ ఆర్ రియల్లీ ఫెంటాస్టిక్" అంది రాధ, మొదటిరాత్రి సుమన్ గుండెల్లోకి చొచ్చుకుపోతూ.

సిమ్లా ట్రిప్ పూర్తయ్యాక "ఈ సంబంధం ఈ జన్మంతా సాగాలి...." అనుకున్నారు.

సిమ్లానుంచి తిరిగొచ్చి నెలే అయ్యింది.

గ గ గ

టాక్సీ చప్పుడు విని రాధ పోర్టికోలోకి వెళ్ళి కిందికి తొంగిచూసింది.

తన ఊహల్లోని మన్మధుడు .... సుమన్. లేడిపిల్లలా కిందకి పరుగెత్తింది.

తలుపు తియ్యడం అతన్ని లోపలికి రానిచ్చి తలుపు వేసెయ్యడం ఒక్కసారే జరిగిపోయాయి.

"అచ్చం-వీనస్‌లా వున్నావు" అంటూ సుమన్ ఆమెను దగరకు తీసుకున్నాడు. రాధ అతన్ని హత్తుకుపోయింది. అతను ఆమె గడ్డంమీద పెదాలతో చక్కిలిగింతలు పెడుతున్నాడు.

వాళ్ళిద్దరూ సుఖమనే స్వర్గపు అంచులమీద నడుస్తున్నట్టు ఫీలవుతున్నారు.

కాలింగ్ బజర్ మోగింది.

ఇద్దరూ ముఖాముఖాలు చూసుకున్నారు.

సుమన్ త్వరగా వెళ్ళి సోఫాలో కూర్చుని పేపరు చేతిలోకి తీసుకున్నాడు.

రాధ వెళ్ళి తలుపుతీసింది.

ఓ పొట్టిమనిషి గుమ్మందగ్గర నుంచున్నాడు. నున్నగా గుండు. పెద్ద పొట్ట. పంచె కట్టుకున్నాడు-చొక్కా లేదు. నుదుటిమీద పొట్ట మీద, జబ్బలమీద విభూతి పిండి కట్లు....

పురోహిత్యాల మనిషని చూడగానే చెప్పొచ్చు.

ఎందుకన్నట్టు కళ్ళతో అడిగింది రాధ. అతను డైరీలోంచి విజిటింగ్ కార్డు తీసి అందించాడు.

అవధాని & అవధాని

క్రిమేషన్ అండర్ టేకర్స్

ఇంగ్లీలో ఉంది....

రాధకేం అర్థంకాలేదు. అలాగే చూసింది.

అతనిక్కూడా ఆమె రూపం ఆశ్చర్యం కలిగించింది. డైరీ తీసి చూసుకున్నాడు.

"ఆదర్శ నగర్, ఫ్లాట్ నంబరు ఇరవైఆరు ఇదేనా?" అనడిగాడు.

"అవును ఇదే"- ఆమె మాటల్లో విసుగు కనిపిస్తోంది.

"ఈ ఇంట్లో ఎవరో పోయారని మా ఆఫీసుకి తెల్సింది. మేం దహన కార్యక్రమం, పది రోజులు దశాహం జరిపించడానిక్కి కాంట్రాక్టు తీసుకుంటాం. ఆ విషయమై వచ్చాను...." అన్నాడు అవధాని.

"ఇక్కడెవరూ చావనూ లేదు, ఖూనీ కాబడాలేదు - మీ కాంట్రాక్టు మా కనవసరం. దయచెయ్యండి" అంది కోపంగా.

"అల్లా అనకండమ్మా. చాలా తక్కువ రేట్లో అన్నీ జరిపిస్తాం. శవాన్ని వేన్‌లో తీసుకెడతాం....పోయిన వ్యక్తికి ఉత్తమ గతులు కలిగేటట్టు కర్మకాండలు జరిపిస్తాం."

రాధ ఇంకతన్ని మాటాడనియ్యలేదు.

"ఇక్క దెవరూ చావలేదంటే వినవేం, చూస్తే నువ్వు బతికున్నవాళ్ళనే దహనం చేయించేటట్టున్నావ్. వెళ్ళు-వెళ్ళు" అంది.

"బహుశా మావాళ్ళు ఇంటినంబరు తప్పిచ్చి వుంటారు. మీరు దయతలిస్తే ఓసారి మా ఆఫీసుకి ఫోన్ చేసుకుంటాను."

"వీడిక జీళ్ళపాకంలా ఒదిలిపెట్టడు" అనుకుంది రాధ.

ఫోన్ చేసుకోడాని కనుమతించింది.

ఫోన్ దగ్గరకు వెడుతూ అవధాని సోఫాలో కూర్చున్న సుమన్‌కేసి చూశాడు. పేపరు ముఖానికి అడ్డంపెట్టుకుని సుమన్ కూడా అవధానికేసి ఓరగా చూశాడు.

ఫోన్లో మాట్లాడ్డం పూర్తిచేసి అవధాని సుమన్ దగ్గరగా వెళ్ళాడు.

"మావాళ్ళు ఇదే కరెక్టు నంబరంటున్నారు. మీరడిగే రేటుకే ఏర్పాట్లు చేస్తాం. మీరు అమ్మాయిగార్కి నచ్చజెప్పి ఒప్పించండి-" ప్రాధేయపడుతున్నాడు అవధాని.

సుమన్‌కేమీ అర్థంకాలేదు.

అవధాని విషయమంతా సుమన్‌కిచెప్పాడు.

రాధ కోపం తారస్థాయి నందుకుంది.

"నువ్వు బైటికి పోతావా, పోలీసుల్ని పిలవ మంటావా?" అంది ఫోనందుకుంటూ.

అవధాని భయం భయంగా వెళ్ళి పోయాడు.

రాధ తలుపు బోల్టు వేసేసి సోఫా వెనకాల నిలబడి సుమన్ మెడచుట్టూ చేతులేసి తన గుండెల్ని అతని తలమీద ఆన్చింది.

ఫోన్ మోగింది.

విసుగ్గా ఫోనందుకుని మాటాడింది.

"ఎవరు ఫోన్లో?" అన్నాడు సుమన్.

"మా బుద్ధావతారం. సాయంత్రం లేటుగా వస్తాట. ఆ విషయం చెప్పడానికే ఫోన్‌చేశాడు. విజయ్ ఎంత లేటుగా వస్తే మనకంత హాయి కదూ?"

రాధ సుమన్‌ని పెనవేసుకుపోయింది.

"రాధా! తల దిమ్ముగా వుంది, కాస్త కాఫీ ఇస్తావా?" అన్నాడు సుమన్.

"యస్, డార్లింగ్!"అంటూ వంటింట్లోకి వెళ్ళి స్టౌమీద నీళ్ళు పడేసి కాఫీపొడి వేసింది.

ఆమెకు ఆలస్యం చిరాకు తెప్పిస్తోంది. ఆమె మనస్సు ఏదో అనుభూతికోసం తహ తహలాడుతోంది. ఆమె శరీరం బరువెక్కి పోయినట్టనిపించి ఏదో అనుభవం కోసం తొందరపెడుతోంది.

మళ్ళీ కాలింగ్ బజర్ మోగింది.

ఆమె వంటింట్లోంచి పరుగున వెళ్ళి తలుపు తెరిచింది.

గుమ్మం ముందు అవధాని!

"నేను స్కూటర్‌మీద మా ఆఫీసు కెళ్ళి తెలుసుకు వొచ్చాను. ఇదే కరెక్టు నంబరంటు న్నారు మావాళ్ళు. ఇక్కడే ఎవరో పోయా రని, అంత్యక్రియల యేర్పాట్లు చూడమని నాకు మావాళ్ళు చెప్పారు" అన్నాడు అవధాని.

"నీకేం బుద్ధిలేదా? ఇక్కడెవరూ చావలే దంటే వినవేం-మళ్ళీ వచ్చావంటే పోలీసుల్ని పిలుస్తాను. అవతలికి పో" విసురుగా తలుపేసే సింది రాధ.

సుమన్ వస్తాడని - అతనితో ఎన్నో కబుర్లు చెప్పుకోవాలనీ యెన్నో అనుభవాలు పంచు కోవాలని, ప్రొద్దుట్నుంచీ యెదురుచూస్తున్న రాధకి జరిగే ఆలస్యం చిరాకుతెప్పించింది.

"సారీ రాజా! ఆలస్యమైపోతోంది" అంది అతన్ని పెనవేసుకుపోతూ —

టెలిఫోన్ మోగింది.

"ఛీ వెధవ ఫోన్"అనుకుంటూ ఫోనెత్తింది. మాటాడ్డం పూర్తయ్యేక రిసీవర్ పక్కన పెట్టేసింది.

"మనమేదన్నా హోటల్లో సూట్ రిజర్వు చేసుకున్నా బాగుండేది. ఈ న్యూసెన్సు లుండకపోను."

"ఎవరు మళ్ళీ ఫోన్లో?"అనడిగాడు సుమన్.

"నా మొగుడు. ఏదో కేంప్ కెడతాట్ట. రేపు సాయంత్రందాకా రాట్ట. రేపు సాయంత్రం దాకా మనిష్టం. పగటికి, రాత్రికి తేడా తెలియ కూడదు మనకి."

బెడ్‌రూంలోకి దారితీస్తూ అంది రాధ.

అంతలో ఆమెకు కాఫీ విషయం గుర్తు కొచ్చింది. వంటింట్లోకి పరుగెత్తికెళ్ళి చూసే సరికి కాఫీ డికాక్షన్ బాగా మరిగిపోయింది. సగంవరకు ఆవిరైపోయింది.

గిన్నె దింపి వడబోసి, పాలు కలిపింది.

కాఫీ సిప్‌చేసి ఆవధం తాగినట్టు పెట్టాడు మొహం. మళ్ళీ రెండు మూడుసార్లు కాఫీ సిప్ చేశాడు.

వెగటుగా వుంది....

తల తిరుగుతున్నట్టుగా వుంది....

కళ్ళు మసకలు....మసకలుగా....

తనా ఇంట్లోకి వచ్చినప్పట్నుంచి జరుగుతున్న సంఘటనలు వరుసగా కళ్ళముందు కదిలాయి. అంత్యక్రియల యేర్పాటు చేస్తానంటూ అవధాని రావడం....

రాధ భర్తతో రెండుసార్లు ఫోన్లో మాట్లాడ్డం. రాధ ప్రవర్తనకూడా ఆ రోజు కొత్తగాఉంది... అదంతా నటనా?....

రాధ, విజయ్ కల్సి తనమీద కుట్ర పన్నుతున్నారా? లేక విజయ్ ఒక్కడే తనని మట్టుపెట్టాలనుకుంటున్నాడా?....

అతని అనుమానం దృఢపడింది.

"నువ్వు, విజయ్ కల్సి నన్ను చంపాలనుకుంటున్నారు కదూ" రాధను తీక్షణంగా అడిగేడు.

"ఛీ! నీకసలా అనుమానం యెందుకు కలిగింది?" రాధ అమాయకంగా అడిగింది.

"అందుకే కాఫీలో విషం కలిపావ్. నేను ఛస్తే అంత్యక్రియలు చేయించవచ్చని ముందుగానే అవధానిని మాట్లాడిపెట్టారు. నిజంచెప్పు. కాఫీలో విషం కలిపావ్ కదూ."

రాధ భుజాలు పట్టుకుని అడిగాడు సుమన్.

"లేదు సుమన్. నువ్వు నా ప్రణయ మూర్తివి. నిన్ను చంపుకుంటానా?" ఆమె కళ్ళు నీళ్ళు తిరుగుతున్నాయ్.

"అబద్ధం. నన్ను చంపాలని కాఫీలో విషం కలిపావ్. అది తాగినప్పట్నుంచే నా కళ్ళు మసకలు బారుతున్నాయ్. తల తిరుగుతోంది. నువ్వు రాక్షసివి."

ఆమె చెంప ఛెళ్లుమంది.

"లేదు సుమన్. కాఫీ డికాక్షన్ ఎక్కువగా మరిగితే అలాగే అనిపిస్తుంది. ప్లీజ్ నన్ను నమ్ము."

అతన్ని చుట్టుకుపోతూంది రాధ.

"ఛీ ఆడదాన్ని ఛస్తే నమ్మకూడదు" అని ఆమెను విసురుగా తోసేశాడు.

ఆమె వెళ్ళి సోఫాలో పడింది.



"ఈ అమ్మాయి మూగది-పైగా ఉత్త అమాయకురాలు కూడాను!!"

"ఐతే ఇంకేం! సిన్మాలకి బెస్టుగా పని కొస్తుంది!!"

---

అతను స్పీడుగా వెళ్ళి తలుపు తోసుకుని వెళ్ళిపోయాడు. గుమ్మానికున్న ఆరు మెట్లు రెండంగల్లో దిగిపోయాడు.

సోఫాలోంచి లేవబోతున్న రాధకి క్రీఁమని కారు బ్రేక్ వేసిన చప్పుడు, సుమన్ కేర్‌మని అరచిన చప్పుడు ఒకేసారి వినిపించాయి.

రాధ గుమ్మందగ్గరికి పరుగెత్తుకెళ్ళింది.

ఆమెకు కారు డోర్ తోసుకుని బైటికి వస్తున్న భర్త విజయ్, కారుచక్రంకింద రక్తపు మడుగులో ఆఖరి శ్వాస వదిలేసిన సుమన్ కనిపించారు.

ఆమెకి కళ్ళు బైర్లు కమ్మాయి.

ఆమెకు తెలివివచ్చి ప్రపంచంలో పడేసరికి ఆ పక్కనే కూర్చున్న అవధాని ఆమె దగరకు వస్తూ, "నేను చెప్పలేదమ్మా—ఇదే కరెక్టు అడ్రసని. మీరు విన్నారుకాదు. మరింక అంత్యక్రియల యేర్పాట్లు చూస్తాను" అని డైరీలో యేదో రాసుకుంటున్నాడు.

విజయ్ యేమీ అర్థంకానట్టు రాధ మొహంలోకి చూశాడు. రాధ యేం చెప్పాలో తెలియక అవధాని ముఖంలోకి చూసింది.

"పోలీసులకి ఫోన్ చెయ్యండి. శవపరీక్ష పూర్తికాగానే అంత్యక్రియలు జరిపిస్తాను. ముందో వంద ఎడ్వాన్సు యివ్వండి" అంటున్నాడు.

[ఓ జర్మన్ నాటిక ఆధారంగా] □